క్లుప్తంగా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాంచందర్ రావు, నాయకులు

తిమ్మాపూర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు కరీంనగర్ జిల్లాకు మొదటిసారి వస్తున్న సందర్భంగా మండలంలోని రేణికుంట టోల్ ప్లాజా వద్ద తిమ్మాపూర్ మండలంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు గజమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. రేణికుంట నుంచి అల్గునూర్ చేరుకోగానే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తోపాటు మాజీ మేయర్ సునీల్‌రావు, పార్టీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకట రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి తదితరులు సన్మానించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి రాంచందర్ రావుతోపాటు బండి సంజయ్ పూలమాలలు వేసి ర్యాలీగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే పార్టీ సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు కరివేద మహిపాల్‌రెడ్డి, రాజుయాదవ్, చింతం శ్రీనివాస్, వేల్పుల ఓదెలు, కుంభం శ్రీనివాస్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయండి



మాట్లాడుతున్న శ్రీనివాస్, నాయకులు

జమ్మికుంట : జిల్లా కేంద్రంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించే ఆల్ మండల్ హమాలీ యూనియన్ సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నిర్వహించిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని, ఉద్యోగ, ఉపాధి, భద్రతతోపాటు కార్మికశాఖను నిర్వీర్యం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ మండల అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారితోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చల్ల కుమార్, రాజయ్యతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు



గాగిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి, గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లి గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్, నరాల రాజయ్య, సందబోయిని సంపత్, మండల ఉపాధ్యక్షుడు జగన్, సురేష్, మండల యువజన అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దీన్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



ఆలయం ఎదుట కరపత్రం ఆవిష్కరిస్తున్న హిందూ ఉత్సవ సమితి నాయకులు

చొప్పదండి: పట్టణంలోని మార్కెట్ చౌరస్తాలో సామూహిక వినాయక నిమజ్జనోత్సవం విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు కోరారు. బుధవారం కరపత్రాన్ని మార్కండేయ దేవాలయం ఎదుట ఆవిష్కరించారు. శుక్రవారం గణేశ్ నిమజ్జనం పూర్తి చేయాలని, మధ్యాహ్నం రెండు గంటల నుంచి వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సవమూర్తులకు స్వాగతం ఉంటుందన్నారు. వీహెచ్‌పీ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీదర్, నాయకులు కటుకం మల్లికార్జున్, మొలుగురి రమేష్, దండె లింగయ్య, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశ్, చిల్ల శ్రవణ్, దండె సత్యానంద్, గుర్రం ఆనందరెడ్డి, బద్దం శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంకుమపూజ.. అన్నదానం



చొప్పదండి: గణేశ్‌నగర్‌లో కుంకుమపూజ నిర్వహిస్తున్న భక్తులు



రామడుగు మండలం తిర్మలాపూర్‌లో..

చొప్పదండి: పట్టణంలోని వినాయక మండపాల వద్ద బుధవారం కుంకుమపూజ, అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప ఆలయంతో పాటు అంగడి బజార్, గణేశ్‌నగర్‌లో మహిళలు కుంకుమపూజలో పాల్గొన్నారు. అనంతరం భజన, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు.

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో టీమ్ భీమ్‌సేన యూత్ కుంకుమ పూజ నిర్వహించారు. గోపాల్‌రావుపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, వెదిర గ్రామం శ్రీగణేశ్ ఆలయంలో అన్నప్రసాద వితరణ చేశారు.

హుజూరాబాద్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామం పోచమ్మవాడలో శ్రీపోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహాన్నదానం నిర్వహించారు. తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్, మంతెన సురేందర్, కంకణాల విష్ణు, కంకణాల వినయ్, కె విష్ణు, గాజుల కుమారస్వామి, ఎలుకపల్లి నవీన్, మనీ, డి.అభిషేక్ పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. హౌజింగ్‌బోర్డు కాలనీలో శ్రీలక్ష్మి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్, టౌన్ సీఐ రామకృష్ణ పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ గ్రామంలోని మండపం వద్ద ఎస్సై సాయికృష్ణ ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపం నిర్వాహకులు శ్యామకూర సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శారద, కమిటీ సభ్యులు గోగూరి మురారిరెడ్డి, ముస్కుల రాజిరెడ్డి, సంధి శ్రీనివాస్‌రెడ్డి, ముస్కుల కిష్టారెడ్డి, బండ సత్తయ్య, బండ సంపత్ పలువురు పాల్గొన్నారు.



జమ్మికుంట: అన్నదానంలో కమిషనర్, సీఐ, భక్తులు



హుజూరాబాద్: పోతిరెడ్డిపేట గ్రామంలో...

పరిసరాల శుభ్రతపై దృష్టిసారించాలి

హుజూరాబాద్: పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ గురుకుల ప్రిన్సిపాల్ శారదను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే (ఎంజేపీ) బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన సంఘటనకు స్పందించి పాఠశాలను తనిఖీ చేశారు. వంటశాల, విద్యార్థుల గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌ల వాడకానికి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు.



నిరసన తెలుపుతున్న హాస్పిటల్ వర్కర్స్



శంకరపట్నం: వినతిపత్రం ఇస్తున్న జీపీ సిబ్బంది

పెండింగ్ జీతాలు ఇవ్వాలి

హుజూరాబాద్: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వర్కర్లు ఆరు నెలల జీతాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, జీతాలు ఇవ్వకుండా అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కదిరే రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆసుపత్రి వద్ద వర్కర్లతో కలిసి నిరసన చేపట్టారు. అధికారాలను అడిగితే కాంట్రాక్టర్ పేరు, కాంట్రాక్టర్‌ను అడిగితే ప్రభుత్వం నుంచి బిల్లులు రావటం లేదని చెబుతున్నారని, వేతనాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తామని గత నెల 24న హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీస్ ఇచ్చామని, అయినా స్పందించకుంటే ఐదో తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. కలెక్టర్ స్పందించాలని కోరారు.

శంకరపట్నం: పెండింగ్ వేతనాలు చెల్లించాలని మండల పరిషత్ సూపరింటెండెంట్ రాఘవేందర్‌రెడ్డికి జీపీ సిబ్బంది బుధవారం వినతిపత్రం అందించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్నా వేతనాలు చెల్లించకపోవడంతో పస్తులు ఉంటున్నామని కార్మికులకు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సార య్య, సమ్మయ్య, లత, రాములు, తదితరులున్నారు.

నూతన కార్యవర్గం



సమావేశంలో బేడ బుడగ జంగం నాయకులు

జమ్మికుంట: పట్టణంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరిపాటి వేణు, గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. బుడగ జంగాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని జమ్మికుంట పట్టణ, మండల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు తూర్పాటి శివ, టౌన్ ఉపాధ్యక్షుడు తూర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చేర్ల కుమార్, కోశాధికారిగా పత్త పాపారావు, మండల అధ్యక్షుడిగా తూర్పాటి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా రేవెల్లి సాయన్నలతో పాటు కార్యవర్గ సభ్యులుగా తూర్పాటి సారయ్య, ఎల్లయ్య, మారయ్య, ఎల్లయ్య, మూర్తి, రాజయ్య, లక్ష్మణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వారరాశి జాన్, సుమన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం ప్రదానం

మానకొండూర్: మండలంలోని చెంజర్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, జానపద గాయకుడు, చిత్రకారుడు కొంటు సంపత్ ఐఎస్‌వో గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థ కళావేదిక అందించే అత్యంత ప్రతిష్టాత్మక తెలుగు తేజం సాహితీ సేవా పురస్కారం అందుకున్నారు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్‌కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరిభూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని జ్యోతిష్మతి కళాశాలలో ఎంటర్ ప్రెనేర్షిప్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో 'ద కీ టు ఎంటర్ ప్రెన్యూర్స్ కంటిన్యూస్ గ్రోత్' అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. సెంటర్ ఆఫ్ ట్రెనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ హైదరాబాద్ వ్యవస్థాపకుడు, ఐఐటీ రూర్కీ పూర్వ విద్యార్థి అనిల్‌కుమార్ మాట్లాడుతూ..సాంకేతికత శక్తివంతం చేయాలి భయపెట్టకూడదు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. వ్యాపారవృద్ధి సూచనలు, నిరంతరవృద్ధి సాధించడానికి అవసరమైన మైండ్‌సెట్, వ్యూహాలు, సృజనాత్మక దృక్పథాలపై సలహాలు అందించారు. పోటీతత్వ ప్రపంచంలో విజయం సాధించడానికి అనువర్తనం, ఆర్థిక క్రమశిక్షణ, నెట్‌వర్కింగ్, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యత వివరించారు. వ్యాపార రంగంలో ఆవిష్కరణలు స్థిరత్వం కోసం సాంకేతికత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు.

కళాశాల తరఫున ప్రోత్సాహం

కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదల, సానుకూల దృక్పథంతో నూతన ఆలోచనలు అన్వేషించి, వ్యాపార రంగంలో తమదైన ముద్ర వేయాలని కోరారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్ సాయి.. మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్ అండ్ డెవలప్‌మెంట్‌సెల్ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.అనిల్‌కుమార్, అకాడమిక్ డీన్ పీకే.వైశాలి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియామకం

మానకొండూర్: మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన వడ్లూరి బాబును కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనుకం అశోక్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ బలోపేతంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమించినందుకు మండల అధ్యక్షుడు, నాయకులకు బాబు కృతజ్ఞతలు తెలిపారు.

అజాగ్రత్తగా కారు నడిపిన వ్యక్తిపై కేసు

జమ్మికుంట: అజాగ్రత్తగా కారు నడిపిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. తనుగుల గ్రామానికి చెందిన బోల్లు మధుకర్ భార్య శ్రీలతతో కలిసి ఆగస్టు 27న జమ్మికుంట నుంచి బైక్‌పై స్వగ్రామానికి వెళ్లుండగా పట్టణంలోని ఫ్లై ఓవర్ వద్ద మున్సిపల్ పరిధి రామన్నపల్లి గ్రామానికి చెందిన రేండ్ల మురళీకృష్ణ అజాగ్రత్తగా కారు నడుపుతూ ఢీకొట్టాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు. మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి స్కూటీపై వెళ్తుండగా టాటా మ్యాజిక్ వాహనం డ్రైవర్ వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లిపోయాడు. బాధితుని ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

స్థలం కాపాడాలని ఫిర్యాదు

చొప్పదండి: పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఉన్న కమ్యూనిటీ హాల్ స్థలం కబ్జాకు గురవుతోందని, అధికారులు చర్యలు తీసుకోవాని కోరుతూ మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు ఏవైఎస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఏఐఏవైఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్, కొత్తూరి మహేశ్, పెద్దెల్లి శ్రీనివాస్, కల్లెపెల్లి కనకయ్య ఉన్నారు.

సీసీ ఫుటేజీలతో ఆవు, లేగదూడ గుర్తింపు

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన రైతు ఆవు, లేగదూడను ఇటీవల కొందరు ఎత్తుకెళ్లగా సీసీ ఫుటేజీల ఆధారంగా సైదాపూర్ మండలం బొమ్మకల్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. పాలిచ్చే ఆవును ఎత్తుకెళ్లారని గ్రామానికి చెందిన చిలువేరి మధునయ్య పోలీసులను ఆశ్రయించాడు. బొమ్మకల్ వద్ద ఉన్నట్లు గుర్తించిన పోలీసులు పశువులను రైతుకు అప్పగించారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

బీసీ సంక్షేమ సంఘం



చిగురుమామిడి: మండల కేంద్రంలో బుధవారం చిగురుమామిడి బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిరవేని సంపత్‌కుమార్, కార్యదర్శిగా పోతర్ల శివాంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ తాల్లపల్లి తిరుపతి, జిల్లా నాయకులు విష్ణమాచారి, మార్క రాజ్‌కుమార్, మండల నాయకులు గుడిసె మల్లికార్జున్, పెసరి శ్రీనివాస్, గంగుల లింయ్యయాదవ్, గుజ్జుల రాజు తదితరులున్నారు.

ముగిసిన క్రీడాపోటీలు

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. అండర్ 14, 17 విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచినవారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబు శ్రీనివాస్ తెలిపారు. టోర్నమెంటు నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయులు హరికిషన్, రవీందర్, రాజబాబు, కృష్ణవేణి, దివ్య పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండలస్థాయి పోటీలు ముగిశాయని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దత్తాత్రిశర్మ తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు.

హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధి సైదాపూర్‌రోడ్డు అహల్యనగర్‌రోడ్ నంబర్ నాలుగులో అంతర్గత దారులు గుంతలమయంగా మారాయి. కాలనీలో ఇళ్లు నిర్మిస్తుండటంతో ఇసుక టిప్పర్ల రాకపోకలతో రోడ్లన్నీ చెడిపోతున్నాయి. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలనీ కోరుతున్నారు.



సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్, హుజూరాబాద్, సెల్ నంబర్ : 8333004821

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



హుజూరాబాద్‌లో అన్నదానం

మానకొండూర్: వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని నిమజ్జన ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం అధికారులకు సూచించారు. మానకొండూర్ జీపీలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీపీవో జగదీశ్వర్‌తో కలిసి మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, పోలీస్, హెల్త్,ఫైర్, మత్స్యశాఖ, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీసంఖ్యలో చెరువు, కుంటల వద్దకు నిమజ్జనానికి తరలివస్తారని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో పవన్, ఎంపీడీవో వరలక్ష్మి, సీఐ బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: కాకతీయకాలనీలోని గణపతి మండపం వద్ద బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, ఎమ్మార్వో కనకయ్య హాజరయ్యారు. నిమజ్జన ప్రాంతం, ఊరేగింపు సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. భక్తులకు జున్నోజు సంధ్యసందీప్, తేజ -సంపత్, అనుపమశ్రీధర్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, విగ్రహదాత కొలిపాక నిర్మల, శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పిన్ని రెడ్డి సుభాషినిసదాశివ రెడ్డి, జున్నోజు భాస్కర్‌శ్యామల, వడ్లూరి ధనలక్ష్మిసుదర్శన్, తాటిపాముల స్వరూపదేవేందర్, శరణ్య, జోన్నోజు లవన్, తిప్పర్తి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

శంకరపట్నం: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని కరీంనగర్ న్యాయమూర్తి వెంకటేశ్ అన్నారు. మండలంలోని కేశవపట్నం కేజీబీవీలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా చట్టాలు, కేసులు, కోర్టులు తదితర అంశాలు వివరించారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్



దుస్తులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి



విద్యార్థులకు పంపిణీ చేసిన టీషర్ట్స్‌తో పర్శరాములు, టీచర్లు

యూనిఫాం, టీషర్ట్స్ పంపిణీ

చిగురుమామిడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేదిశగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద రూ.కోట్లు ఖర్చుస్తోందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సుందరగిరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రెండో విడత స్కూల్ యూనిఫాం పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, కుతుబుద్దీన్, హెచ్‌ఎం శివరాం, టీచర్లు విజయలక్ష్మి, సరల, మంగ, మహేశ్వరి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని ఏరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన జంగిలి పర్శరాములు రూ.యాభై వేలు విలువ చేసే టీషర్ట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూంరెడ్డి, అభిలాశ్, రవీందర్,చేరాలు, రమేశ్‌రావు,శ్రీధర్, రమేశ్,లింగమూర్తిలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

చిగురుమామిడి: మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈవో పావని అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు.

చొప్పదండి: మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను స్థానికులు, పాఠశాలల హెచ్‌ఎంలు సన్మానించారు. రుక్మాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు పసునూరి శ్రీధర్, రాగంపేట ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు బిజిలి కనకయ్య, సిద్ధార్థ స్కూల్ ఉపాధ్యాయుడు గుమ్మడి రమేశ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

గడువు పొడిగింపు

జమ్మికుంట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం దూరవిద్యలో బీఏ, బీకాం, బీఎస్సీలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును 12వ తేదీ వరకు పొడించారని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేశ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, దివ్యాంగులు, గిరిజనులు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత విద్య అందించడం జరుగుతుందని వివరాలకు 738292775 నంబర్ సంప్రదించాలన్నారు.

పీహెచ్‌డీ ఎంట్రెన్స్‌లో ఫస్ట్ ర్యాంకు

శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అంధ విద్యార్థి వెంగల రఘు పీహెచ్‌డీ ఎంట్రెన్స్‌లో ఫస్ట్‌ర్యాంకు సాధించాడు. సోషియాలజీలో పీజీ చేసిన రఘు ఫస్ట్ ర్యాంకు సాధించడంపట్ల గ్రామస్తులు అభినందించారు